క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక


జెళ్ల పాండు

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని పద్మజ్యోతి యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నా రు. ఎన్నికల అధికారులుగా ఎంపీటీసీ జెళ్ల ఈశ్వరమ్మవెంకటేశం, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, నర్సింహులు వ్యవహరించారు. అధ్యక్షుడిగా జెళ్ల పాండు, ఉపాధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా రచ్చ వెంకటేశం, కోశాధికారిగా వర్కాల రాజు, క్రీడల కార్యదర్శిగా సంగెం శేఖర్, సాంస్కృతిక కార్యదర్శిగా కుడికాల శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శిగా బెల్లి రాఘవేంద్ర, సభ్యులుగా బడుగు కైలాసం, పొట్టబత్తిని శ్రీరాములు, బీమనపల్లి శేఖర్, వనం సురేందర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గడ్డం జయశంకర్, గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

రజకబంధు ప్రవేశపెట్టాలి

బొమ్మలరామారం : రజక వృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం రజక బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రజక వృత్తిదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ కుమార్‌లు, జిల్లా మల్లేష్, నాయకులు ఎడిజర్ల భూపాల్, జూపల్లి లింగం, జూపల్లి జంగయ్య, శ్రీకాంత్, వెంకటేష్, పాపులు, పాండు, బాల్‌రాజ్, నర్సింహ, నగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి సహకరించాలి


దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు

తుర్కపల్లి : పలుగుల మైసమ్మ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని దేవాలయ చైర్మన్ పలుగుల మహేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని వాసాలమర్రి పరిధిలో గల పలుగుల మైసమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ నెల ఆదాయం రూ.19,324 వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు పలుగుల మహేందర్, రజిని కుమార్, మధు, మల్లేష్, రమణ, ప్రేమ్ చందర్, లింగయ్య, వెంకటేష్, దేవందర్, భుజంగం తదితరులు పాల్గొన్నారు.

కాడిగళ్ల అంజయ్యకు నివాళి

వలిగొండ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కాడిగళ్ల అంజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆదివారం మృతి చెందాడు. సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో రూ. 25 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, సలిగంజి వీరస్వామి, మహేష్, కట్ల యాదగిరి, సల్వాద్రి రవీందర్, సాయి కుమార్, వెంకటేశం, బొందయ్య పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ. 50వేల విరాళం


విరాళం అందజేస్తున్న దాత నరసింహ

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి బస్వాపురం గ్రామానికి చెందిన ఆర్మాల నరసింహ ఆదివారం రూ. 50వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్, భారతి శంకర పీఠం వ్యవస్థాపకుడు తిరుపతిమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా నర్సింహ



భువనగిరి : డిసెంబర్ 29, 30, 31న ఖమ్మం పట్టణంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వమహాసభల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కొండమడుగు నర్సింహను తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బెంచీల ఏర్పాటు

ఆలేరు : పట్టణంలోని బుడిగె జంగాల కాలనీలో టీపీసీసీ కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య సహకా రంతో ఏర్పాటు చేయించిన బెంచీలను ఆదివారం ప్రారంభించారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

మోత్కూరు : మోత్కూరు మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌ను నల్లగొండలోని ఆయన నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, మేఘారెడ్డి, మహేంద్రనాథ్, కరుణ, రాజు, వంశీ పాల్గొన్నారు.

ఏఈఓ పోస్టు ఖాళీ!

- పల్లెపహాడ్ క్లస్టర్ ఏఈఓ ఆరు నెలల క్రితం బదిలీ
- కొత్తవారిని నియమించని అధికారులు
- సమాచారం అందక రైతుల ఇబ్బందులు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెపహాడ్ క్లస్టర్ పరిధిలో రైతులకు పంట సాగులో సలహాలు, సూచనలు అందడం లేదు. ఆరు నెలలుగా ఏఈఓ లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పని చేసిన ఏఈఓ మనోజ్‌ను మరో చోటుకు బదిలీ చేసిన ఉన్నతాధికారులు.. తిరిగి కొత్త ఏఈఓను నియమించలేదు. ఆత్మకూరు(ఎం) మండలంలో అయిదు వ్యవసాయ క్లస్టర్లు ఉన్నాయి. ఒక్కో క్లస్టర్‌కు ఒకరు చొప్పున ఐదుగురు ఏఈఓలను వ్యవసాయ శాఖ నియమించింది.

పల్లెపహాడ్ క్లస్టర్ పరిధిలో గ్రామాలు, సాగు విస్తీర్ణం

పల్లెపహాడ్ క్లస్టర్ కింద సారగండ్లగూడెం, పారుపల్లి, కొరటికల్, మోదుగుకుంట, సింగారం, కాల్వపల్లి గ్రామాలు ఉన్నాయి. 10,756 ఎకరాల సాగు భూమి ఉంది. సుమారు 4,046 మంది రైతులు ఉన్నారు. మండలంలో పల్లెపహాడ్ క్లస్టర్ పరిధిలోనే సాగు విస్తీర్ణం, రైతులు ఎక్కువగా ఉన్నారు. అయితే ఆరు నెలలుగా ఏఈఓ లేకపోవడంతో రైతులకు పంటల సాగులో సలహాలు, సూచనలు, రైతుబంధు, పీఎం కిసాన్ ఈ– కేవైసీ తదితర పథకాల సమాచారం తెలియక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఏఈఓను నియామకం చేయాలని రైతులు కోరుతున్నారు.


పల్లెపహాడ్ రైతువేదిక

వ్యవసాయ సమాచారం తెలుస్తలేదు



ఏఈఓ లేకపోవడంతో రైతులకు వ్యవసాయ సమాచారం తెలియడం లేదు. రైతువేదిక వద్దకు పోతే అక్కడ ఎవ్వరూ ఉంటలేరు. రైతుబంధు ఎప్పుడు పడుతుందో చెప్పేవాళ్లే లేరు. ఏఈఓను నియమించాలి.

–కొత్తపల్లి యాదగిరి, రైతు, పల్లెపహాడ్

ఇబ్బంది పడుతున్నాం



మండలంలోనే పల్లెపహాడ్ పెద్ద వ్యవసాయ క్లస్టర్. దీని పరిధిలో వ్యవసాయ భూమి, రైతులు ఎక్కువ ఉన్నారు. అటువంటి రైతువేదికకు నిర్లక్ష్యం చేయడం తగదు. రైతులం ఇబ్బంది పడుతున్నాం. వెంటనే ఏఈఓను నియమించాలి.

–కాలె మల్లేశం, రైతు, పల్లెపహాడ్

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



పల్లెపహాడ్ వ్యవసాయ క్లస్టర్‌కు ఏఈఓ లేకపోవడంతో ఎదరవుతున్న ఇబ్బందులను రైతులు మా దృష్టికి తీసుకువచ్చారు. ఏఈఓను నియమించే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

–ఎస్.శిల్ప, ఏఓ ఆత్మకూరు(ఎం)

వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ


భువనగిరి : అయ్యప్పస్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు

భువనగిరి : పట్టణంలోని శబరినగర్‌లో గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి అఖండ నెయ్యి అభిషేకం, అనంతరం మహా పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జితేందర్‌రెడ్డి, వేణుమాదవ్, గడ్డం బాల్‌రెడ్డి, రవీందర్, ఆలయ కమిటి చైర్మన్ వెంకటేష్, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు గాదె శ్రీనివాస్, ఘటాని, శ్యామ్‌పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ రోడ్డులో..

పట్టణంలోని ఆజాద్‌రోడ్డు మార్గంలోని శ్రీ రామ భక్త భజన మండలి వద్ద సాధు ఉపేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, బుచ్చిరెడ్డి, సతీష్, లింగం, రంగయ్య, కోల్లోజు సతీష్, లలిత, అరుణ్, లక్ష్మీనారాయణ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కుమారుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి స్రవంతి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తూర్పాటి శంకర్, భాస్కర్, పరమేష్, ఆంజనేయులు, సాయిలు, అనిల్‌కుమార్, అంతటి రాము, మెండె మల్లేష్, సామ్రాట్, బోరెం రాజశేఖర్, వెంకట్‌రెడ్డి, నాగరాజు, బ్రహ్మచారి, రాజేందర్ పలువురు భక్తులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : పూజలు చేస్తున్న స్వాములు

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి


ఆత్మకూరు(ఎం) : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎర్ర సోమిరెడ్డి


వలిగొండ : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వెంకట్ రెడ్డి

ఆత్మకూరు(ఎం): గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సోమి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింగరాజుపల్లిలో వైఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలో తెలంగాణ క్రీడా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పసల అన్నమేరి శౌరి, రాములు, ఎమ్మె లింగస్వామి, సుధాకర్, నానమాల ఉప్పలయ్య, కడవేరు యాదగిరి, దశరథ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర కుండాత్మక హవనం

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో శివశక్తి శిరిడి సాయి అనుగ్రహ మహాపీఠంలో ఆదివారం సహస్ర కుండాత్మక హవనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రమణానంద మహర్షి ఆధ్వర్యంలో ప్రత్యేక ధ్యానం, గోవులకు ఆహార సమర్పణ, తీర్థ జల లింగేశ్వరునికి పుష్పార్చన, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. సహస్ర కుండాత్మక హవనం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.


హోమం నిర్వహిస్తున్న భక్తులు

బీమా కోరేగావ్ విజయ్ దివస్

ఆలేరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీమా కోరేగావ్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శికిలం శ్రీనువాసు, ప్రధానకార్యదర్శి బొడ్డు మహేష్, గౌరవ సలహాదారులు తమ్మడి పద్మారావు, బొమ్మల నర్సింహారావు, సమన్వయకర్త కొత్త కృష్ణ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ న్యాతకాని ఎల్లేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆ సంఘం అధ్యక్షుడు బొద్దుల వెంకటేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రవణ్, పద్మశాలీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశం, మాజీ సర్పంచ్ స్వామి, సిద్దిరాములు, రమేష్, చిన్న వెంకటేశం, రమేష్, బాలరాజు, పాండురగం, శివరాజు, వెంకటేష్, భాస్కర్, గణేష్, వెంకటేశం, బల్ల యాదేశ్, నగేష్, శ్రీను, భాస్కర్ పాల్గొన్నారు.

'పల్లె పాట' పుస్తకం ఆవిష్కరణ

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన యువ కవి బైరపాక స్వామి రాసిన తెలంగాణ పల్లె పాట పుస్తకాన్ని జాతీయ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ల రాఘవేంద్ర ఆదివారం హైదరాబాద్ 35వ బుక్ ఫేయిర్ ముగింపు కార్యక్రమంలో ఆవిష్కరించారు.

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలి


దీక్షలో పాల్గొన్న భూ నిర్వాసితులు

భువనగిరి : బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలన్నారు. పరిహారం చెల్లించాలని దీక్షలు చేపట్టి 30 రోజులు దాటిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

కాలి నడకన శబరియాత్ర


ఇరుముడితో కాలినడకన శబరియాత్రకు వెళ్తున్న అయ్యప్ప మాలధారులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం దేవాలయంలో ఆదివారం గురుస్వామి శివచారి ఆధ్వర్యంలో 20 మంది అయ్యప్పభక్తులు ఇరుముడి ధరించి శబరియాత్రకు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు దేవాలయంలో గణపతి హోమం, సర్వాభిషేకాలు నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, కీర్తి సంజీవ, గురుస్వాములు అరవింద్, రాకేశ్, దయాకర్‌రెడ్డి, శ్రీనాథ్ చారి, రామేశ్వర్, మనీష్, అరుణ్, రాజేశ్, బుగ్గ రాజు, విక్రమ్, సందీప్‌రెడ్డి, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని చెన్నకేశవస్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులు ఆదివారం ఇరుముడి పూజలను నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దర్శనంకోసం శబరికి బయలు దేరారు.

మత్స్యగిరి ఆలయంలో భక్తుల రద్దీ

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహా స్వామి దేవాలయంలో ఆదివారం భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో దర్శనానికి చాలసమయం పడుతుందని, భక్తుల రద్దీ పెరుగుతుందని ముందుగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు ముమ్మరం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గల దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ దర్శనాలు చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. రామన్నపేటకు చెందిన న్యాయమూర్తులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందనలు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు న్యాయమూర్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్, ఆలయ ధర్మకర్త సుంకి అజిత్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


రామన్నపేట : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఆలేరు : కేక్ కట్ చేస్తున్న వాసవి పరపతి సంఘం సభ్యులు


రామన్నపేట : మునిపంపులలో కేక్ కట్ చేస్తున్న మహిళా కూలీలు


ఆత్మకూరు(ఎం): కేక్ కట్ చేస్తున్న మోతె పిచ్చిరెడ్డి దంపతులు


సంస్థాన్ నారాయణపురం : శివాలయంలో అన్నదానం చేస్తున్న భక్తులు


మోత్కూరు : పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


చౌటుప్పల్ : రామాలయంలో క్యూలో నిల్చున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : సాయిబృందావనంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

భువనగిరి : జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పచ్చట కట్ట సోమేశ్వరాలయంతో పాటు శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయం, సంతోషిమాత ఆలయం, సాయిబాబా ఆలయంలో, నల్లగొండ చౌరస్తాలోని రామాలయం మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో పూర్ణగిరి లక్ష్మీనర్సింహా స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, కర్రె వెంకటయ్య, వంటేరు సువర్ణ, మొగిలిపాక తిరుమల రమేష్, కుండె పద్మ, బీమగాని రాములు, ఆరె స్వరూప పాల్గొన్నారు.

రామన్నపేట : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు నార్కట్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి సన్మానించారు. మునిపంపులలో వ్యవసాయ కూలీలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతు సమన్వయసమితి మండల కో ఆర్డినేటర్ బొక్క మాధవరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, సంధ్య, ఎంపీటీసీ దోమల సతీష్, ఎండీ ఆమేర్, పోచబోయిన మల్లేశం, బొక్క పురుషోత్తంరెడ్డి, పోతరాజు సాయి, బద్దుల రమేష్, మీర్జా ఇనాయతుల్లాబేగ్, అస్లాంబేగ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కూరెళ్లలో డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, నార్మాక్స్ మాజీ డైరెక్టర్ మోతె పూలమ్మ కేక్ కట్ చేశారు.

ఆలేరు : ఆలేరు వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఐడియా శ్రీను, నాయకులు సరాబు సంతోష్, తోట శివ, సముద్రాల రవి, పవర్ శ్రీను, కస్తూరి వెంకటేష్, జి శ్రీను, కోక రవి, వీరేశం, సాయిబాబా, నీల రామన్న, సంతోష్, వేణు, రఘు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో పెద్దమ్మ తల్లి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి పారునంది లక్ష్మణమూర్తి పూజలు నిర్వహించారు. ఆలయాల కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, ఆరె శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. దేశ్‌ముఖిలోని సాయిబృందావనంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులు సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. భక్తులకు సాయిబృందావనం వ్యవస్థాపకులు ఘంటా నారాయణస్వామిజీ ఆశీర్వచనం చేశారు. కాగా పూజా కార్యక్రమాల్లో రిటైర్డ్ స్వచ్ఛభారత్ మిషన్ చీఫ్ ఇంజనీర్ రామ్మోహన్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సంపత్‌రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబృందావనానికి రోడ్డు సౌకర్యం మెరుగుపడితే షిర్డీ స్థాయిలో ప్రాచుర్యం లభిస్తుందని అన్నారు.

ఆలేరు : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర ం ఆలయంలో 108 కలశాలతో పంచామృత అభిషేకం, లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నక్క వినోద్‌కుమార్, సభ్యులు కామిటికారి అశోక్, ధనుంజయ, ఐడియా శ్రీనువాసు, చొల్లేటి ప్రకాష్, బెల్దె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మహిళలు తమ తమ ఇళ్ల ఎదుట ముగ్గులు వేసుకున్నారు. యువత కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు.

గుండాల : మండలవ్యాప్తంగా ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాచకొండ, సంస్థాన్ నారాయణపురం, జనగాం, సర్వేల్, పుట్టపాక, వావిళ్లపల్లి, గుజ్జ, గుడిమల్కాపురం గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర శివాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందనపు రమేష్–కర్ణ దంపతుల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలకుర్ల యాదయ్య, గౌరవ అధ్యక్షుడు పాలకుర్ల గిరి, పల్లె సీతారాంరెడ్డి, పాలకూర సతీష్, శ్రీనివాస్, రాములు, ఇడుకుల్ల సురక్షితంగుప్త, ఇంద్రసేనారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాజయ్య, వెంకటేష్, చంద్రారెడ్డి, లింగస్వామి, స్టాలిన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : ముగ్గులు వేస్తున్న మహిళలు


భూదాన్‌పోచంపల్లిలో..


మోటకొండూర్‌లో..

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట: యాదగిరిపల్లి తాపీ కార్మిక సంఘానికి ఆదివారం బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాపీ కార్మికులు మోత్కుపల్లి బిక్షపతి, దాసరి అయిలయ్య, కందుకూరి నరసింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ టీఆర్ఎస్ నాయకుడు సుంకరి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గొంగిడి ఫౌండేషన్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకారంతో, మాజీ వైస్ ఎంపీపీ కాలె మల్లేశం ఆధ్వర్యంలో రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజెల్లి శంకరయ్య, సుంకరి పరుశ రాములు, కొత్తపల్లి పెంటయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

కొనసాగుతున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో లెజెండ్స్ జట్టుపై కేసరీ జట్టు, వరంగల్ లీబాస్ లెవన్ జట్టుపై హైదరాబాద్ రాంపల్లి జట్టు విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ కానుగు రాజీవ్ గౌడ్, మహేంద్ర యువసేన అధ్యక్షులు ఎండీ అజ్జు, కానుగు లక్ష్మణ్, బండి మహేష్, బొట్టు రాజు, కప్పల నరేష్, యడపల్లి మహేష్, ఒగ్గు నవీన్, గోపి కృష్ణ, నాగరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.